


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :77 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 21 డిసెంబర్ 2025

## తెలుగు నేలపై 'శ్రమ' నిశ్శబ్దం..

- తెలుగు రాష్ట్రాలకు 'పని'గండం
- పరాయి రాష్ట్రాల చేతుల్లో కీలక రంగాలు!
- ఉచితాలకు అలవాటుపడి వృత్తిని వదులుకుంటున్న తెలుగోడు..
- జెండాల మోతలో.. వృత్తి పనుల కోత!
- పని మనది.. ఫలితం వారిది
- తెలుగు రాష్ట్రాల్లో మారుతున్న ఉపాధి ముఖచిత్రం.
- ఉచితాల మత్తులో ఊగుతున్న యువత..
- ఉపాధి వేటలో పొరుగు రాష్ట్రాల జేత!
- వృత్తిని వదిలి.. వ్యసనానికి బానిసై.. దివాలా దిశగా తెలుగోడు!
- పొరుగు రాష్ట్రాల శ్రమజీవుల రాజ్యంగా ఏపీ, తెలంగాణ!

2

# పరాయి గడ్డపై 'సిరి' ప్రవాహం!

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్/అమరావతి – తెలుగు రాష్ట్రాల్లో రాబోయే రోజుల్లో పెను సంక్షోభం పొంచి ఉందా? అవుననే అంటున్నారు సామాజిక, ఆర్థిక నిపుణులు. ఒకప్పుడు శ్రమకు మారుపేరుగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు 'పని చేసే చేతులు' కరువవుతున్నాయి. వ్యవసాయం నుంచి ఐటీ వరకు, టీ కొట్టు నుంచి టైల్స్ పనుల వరకు.. రంగం ఏదైనా పరాయి రాష్ట్రాల వ్యక్తులే కనిపిస్తున్నారు. సొంత గడ్డపై ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నా, స్థానిక యువత వ్యసనాలకు, రాజకీయాలకు మరియు ఉచిత పథకాలకు బానిసలై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**మన పనులు.. వారి చేతుల్లో**

రాష్ట్రంలో ఏ చిన్న పని కావాలన్నా ఇప్పుడు ఉత్తరాది వారిపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రాల వారీగా ఇక్కడి మార్కెట్‌ను వారు ఎలా శాసిస్తున్నారో చూడండి.

-ఇటుక బట్టీల నుండి వ్యవసాయ పనుల వరకు (వరి నాట్లు, పత్తి ఏరడం) అంతా బీహార్ వాసులు వీరిదే హవా.

-టీ స్టాళ్లు, హోటళ్లు, హార్డ్‌వేర్ మరియు శానిటరీ షాపుల నిర్వహణలో రాజస్థాన్ వాసులు వీరు అగ్రస్థానంలో ఉన్నారు.

-టైల్స్ వేయడం, పెయింటింగ్, ఇంటీరియర్ డెకరేషన్ వంటి నైపుణ్యం కలిగిన పనుల్లో ఉత్తరప్రదేశ్ వాసులు వీరు పాతుకుపోయారు.

– హోటల్ వంటకాలు మరియు భవన నిర్మాణ రంగంలో ఒరిస్సా,కర్ణాటక , ఉత్తర ప్రదేశ్ వాసులు వీరు వెన్నెముకగా మారారు.

– ప్రైవేట్ పాఠశాలల్లో ఆంగ్ల బోధనలో కేరళ వాసులు వీరిదే పైచేయి.




## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం తీసుకువస్తాం

ఇతర మతాలను ఎవరైనా కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం ప్రవేశపెడతామని వెల్లడించారు. ఎవరి మతాన్ని వారు ఆచరించే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఇతర మతాలను కించపరచకుండా చట్టాన్ని సవరించిందని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామంటే సోనియా గాంధీ పాత్ర, త్యాగం ఉందని అన్నారు. డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకమైనదని ఆయన అన్నారు.



డిసెంబరు నెలలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, సోనియా గాంధీ ఇదే నెలలో జన్మించారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో వ్యవసాయంపై రూ. 1.04 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా జీసస్ చేశారని, ప్రపంచానికి ఆయన శాంతి సందేశం అందించారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనిషి సగటు జీవన ప్రమాణం 32 ఏళ్లు అయితే ప్రస్తుతం 72గా ఉందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత చేశాయో క్రైస్తవ మిషనరీలు కూడా అంతేచేశాయని ప్రశంసించారు.

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు.. రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది:

**-కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపు నిర్ణయిస్తామని వెల్లడి**
**రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య-తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్**
**రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 7 ఉప ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్య**

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు.



తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు. అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# తెలుగు నేలపై 'శ్రమ' నిశ్శబ్దం.. పరాయి గడ్డపై 'సిరి' ప్రవాహం!

**వ్యసనాల ఉచ్చులో స్థానిక యువత**

మరోవైపు, తెలుగు రాష్ట్రాల్లోని శ్రమశక్తి దారి తప్పుతోంది. ఉచిత పథకాల ద్వారా వచ్చే సొమ్ముతో కాలక్షేపం చేస్తూ, ఏ పార్టీ ఎక్కువ డబ్బులిస్తే ఆ జెండా పట్టుకుని తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారు.

మందు, మాంసం మరియు తక్షణ ప్రయోజనాల కోసం వ్యసనాల ఉచ్చులో పడి స్వంత వృత్తులను వదులుకుంటున్నారు. కష్టపడే స్వభావం క్రమంగా నశిస్తోంది. దీనివల్ల భవిష్యత్తులో పని చేద్దామన్నా చేవలేని పరిస్థితి, నైపుణ్యం లేని స్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

**ఆర్థిక సంక్షోభానికి అడుగుజాడలు**

మన రాష్ట్రంలో సంపాదించిన సంపద అంతా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోంది. స్థానికులు కేవలం 'వినియోగదారులు'గా మిగిలిపోతుంటే, ఇతర రాష్ట్రాల వారు 'నిర్వాహకులు'గా ఎదుగుతున్నారు. నిపుణుల హెచ్చరికల ప్రకారం.. ఇదే ధోరణి కొనసాగితే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక అసమానతలు పెరిగి, స్థానికులు తమ సొంత గడ్డపైనే కూలీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది."తక్షణమే మేల్కోకపోతే, సంపద తరలిపోవడమే కాకుండా.. మన తదుపరి తరాలు పని దొరకక దివాలా తీసే స్థితికి చేరుకుంటారని.ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నేటి యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది! వృత్తిని గౌరవిద్దాం - శ్రమతో మన సంపదను మనమే కాపాడుకుందాం.**

**సంపద తరలిపోతోన్న గణాంకాల విశ్లేషణ**

తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికుల సంఖ్య మరియు ఆర్థిక లావాదేవీల అంచనా ప్రకారం

భవన నిర్మాణం రంగంలో ఇతర రాష్ట్రాల వాటా 70 శాతం %–% 80 శాతం ఉండగా సగటున నెలకు తరలిపోతున్న ఆదాయం (అంచనా) రూ.1,500 కోట్లు గా ఉంది. అదే వ్యవసాయం (కూలీలు) రంగం చూసుకుంటే ఇతర రాష్ట్రాల వాటా 40 శాతం – 50 శాతం ఉండగా సగటున నెలకు తరలిపోతున్న ఆదాయం (అంచనా) రూ.800 కోట్లు

గా ఉంది.హొటల్ %ఁ% టీ స్టాళ్లు రంగం ను పరిశీలిస్తే ఇతర రాష్ట్రాల వాటా 60 శాతం ఉండగా సగటున నెలకు తరలిపోతున్న ఆదాయం (అంచనా) రూ.500 కోట్లు గా ఉంది. ఇక ఇంటీరియర్ %ఁ% పెయింటింగ్ రంగంను పరిశీలిస్తే ఇతర రాష్ట్రాల వాటా 90 శాతం ఉండగా సగటున నెలకు తరలిపోతున్న ఆదాయం (అంచనా)

రూ.400 కోట్లు గా ఉంది. అంటే ఒక నెలలో తెలుగు రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి చేరుతున్న ఆదాయం సుమారు 3,200 కోట్లు సంపద తరలిపోతుంది.ప్రతి నెలా వేల కోట్ల రూపాయల నగదు 'శ్రమ రూపంలో' ఇతర రాష్ట్రాలకు తరలిపోతోంది. మన దగ్గర డబ్బు ఉన్నా, అది మన రాష్ట్ర ఆర్థిక చక్రంలో తిరగడం లేదు. ఫలితంగా స్థానిక వ్యాపారాలు దెబ్బతినే ప్రమాదం ఉంది

## తెలుగు బిడ్డా.. మేల్కో!"

పని దొరకడం లేదు అనడం అబద్ధం.. పని చేయడం ఇష్టం లేదనడం నిజం!
ఒకప్పుడు మన తాతలు, తండ్రులు ఎండనక, వాననక కష్టపడి ఈ నేలను సస్యశ్యామలం చేశారు. కానీ నేడు.. చేతిలో స్మార్ట్ ఫోన్, జేబులో పార్టీ ఇచ్చే వంద రూపాయలు, సాయంత్రం అయితే మందు బాటిల్.. ఇదేనా మన యువత లక్ష్యం?
నీ ఇంటికి టైల్స్ వేయడానికి ఉత్తరప్రదేశ్ వాడు రావాలా?
నీ పొలంలో నాట్లు వేయడానికి బీహార్ వాడు రావాలా?
చివరికి నీకు టీ కలిపి ఇవ్వడానికి కూడా రాజస్థాన్ వాడు రావాలా?
మనం 'గౌరవం' పేరుతో శ్రమను వదిలేస్తున్నాం. కానీ వారు శ్రమను నమ్ముకుని మన గడ్డపై యజమానులవుతున్నారు. మనం ఇలాగే ఉచితాలకు ఆశపడి సోమరిపోతులము అయితే, రాబోయే పదేళ్లలో మన పిల్లలు మన సొంత ఊర్లోనే పరాయి వాళ్ల దగ్గర కూలీలుగా చేరాల్సిన దుస్థితి వస్తుంది.
గుర్తుంచుకో కష్టపడే తత్వమే మనిషికి నిజమైన ఆస్తి. ఉచితాలు ఈ రోజు కడుపు నింపుతాయి, కానీ రేపటి తరాల భవిష్యత్తును చిదిమేస్తాయి.
కేవలం చదువు ఉంటే సరిపోదు, చేతి వృత్తుల పట్ల గౌరవం పెరగాలి.
పని ఏదైనా మన రాష్ట్ర సంపద ఇక్కడే ఉండేలా యువత నడుం బిగించాలి. "శ్రమ ఏవ జయతే"అన్న నినాదాన్ని నిరూపించాలి."మీ ఓటును, మీ సమయాన్ని అమ్మేసుకుంటున్నారు సరే.. కానీ మీ పిల్లల భవిష్యత్తును కూడా అమ్మేస్తారా? శ్రమ సంస్కృతిని కాపాడుకుందాం.. తెలుగు జాతి గౌరవాన్ని నిలబెడదాం!"




## గణితఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీలు

అక్షర విజేత: చిగురుమామిడి

జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ గణితఫోరం కరీంనగర్ జిల్లా విభాగం సూచనలతో చిగురుమామిడి మండలంలోని ప్రతి ప్రభుత్వ,జిల్లా పరిషత్, కేజీబీవీ,మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల నుండి పదవ తరగతిలోని ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్థాయిలో సుందరగిరిలోని పరీక్ష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రతిభాపాటవ పోటీ నిర్వహించారు. ఈ గణిత ప్రతిభాఫాటవ పోటీకి ఆంగ్ల మాధ్యమం నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణిత ప్రతిభాఫాటవ పోటీలు రెండు విభాగలలో నిర్వహించడం జరిగిందనీ మొదటి విభాగం లో కేజీబీవీ,టీజీఎంఎస్

పాఠశాలల నుండి పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

ప్రథమ స్థానంగా ఇ.ప్రణీత చిగురుమామిడి,ద్వితీయ స్థానంలో అశ్వంత్ రెడ్డి, టిజిఎంఎస్ చిగురుమామిడి, తృతీయ స్థానంలో అక్షయ కేజీబీవీ చిగురుమామిడి.

రెండవ విభాగం లో జిల్లా పరిషత్ పాఠశాలల నుండి పలువురు విజేతలుగా నిలిచారు.

ప్రథమ స్థానం లో మన్విత జడ్.పి.హెచ్.ఎస్ సుందరగిరి, ద్వితీయ స్థానంలో లాస్యశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ నవాబుపేట, తృతీయ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ ముదిమాణిక్యం. లు జిల్లా స్థాయి ప్రతిభాఫాటవ పోటీకి మన చిగురుమామిడి మండలం నుండి ఎంపికయ్యారని తెలిపారు.

విద్యార్థుల విద్యా వికాసానికి గణితం ఎంతో దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు ప్రణీతాదేవి తెలిపారు ముఖ్యఅతిథి టిఎంఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు గణిత ప్రాథమిక భావనలపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో ఎలాంటి పోటీ పరీక్ష ఆయన సులభంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. పిల్లలలో గణిత సామర్థ్యం పెంపొందించేందుకు



గణిత ఫోరం చేస్తున్న కృషిని అభినందించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారిని పావనీ, టిఎంఎఫ్ చిగురుమామిడి మండల అధ్యక్షులు చెప్యాల మునిప్రసాద్, గోలి అరుణ,ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి,వి.కవిత,వి.సురేష్, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు తెలంగాణ గణితపోరం మండల బాధ్యులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



## అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పిన గ్రామ పంచాయతీల ప్రజలు.

**-రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులను రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రజలు బిఆర్ఎస్ పార్టీపై చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఆశయాలను ప్రజల్లో మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.




## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జనబంధు ఫౌండేషన్ ,హొలీ క్రాస్ ఫౌండేషన్,డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సదస్సు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట మొదటి అడిషనల్ జిల్లా, సెషన్స్ జడ్జి డాక్టర్ ఎం. రాధా కృష్ణ చహవన్ హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువత, ఆల్కహాల్ మరియు మాదకద్రవ్యాల నుండి అత్యంత దూరంగా ఉండాల ని గంజాయి, డ్రగ్స్, మద్యపానాలతో యువత జీవితం చెడిపోకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమంలా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం సూర్యాపేట జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్ మట్లాడుతూ సినిమాలు, సోషల్ మీడియా వంటి యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులవడం విచారకరమని సూచించారు. ఒత్తిడికి యోగా, ధ్యానం, క్రీడలు వంటివి ఉత్తమ మార్గాలను ఎంచుకోవాలన్నారు. అనంతరం జనబంధు %ఁ% హొలీ క్రాస్ స్థాపకుడు గోదా సత్య నారాయణ మాట్లాడుతూ సూర్యాపేటను డ్రగ్ రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యంగా పని చేస్తామని వివరించారు. యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు "మాదకద్రవ్య ముక్త సమాజం" కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హొలీక్రాస్ ప్రతినిధి మిడతపల్లి గణపతి, బార్ కౌన్సిల్ సభ్యులు, రాచకొండ ప్రభాకర్,డ్రగ్ డీ–అడిక్షన్ సెంటర్ కో–ఆర్డినేటర్లు కంది కావేరి,నల్లగట్టు ఉపేందర్,జనబంధు ప్రతినిధులు ఝాన్సీ రాణి, ఎరకలి జ్యోతి, ఉపాధ్యాయులు, వివిధ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.






## సాంఘిక సంక్షేమ పాఠశాలలో మీట్ మేరా యువ భారత్ మినిస్ట్రీ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–

మీట్ మేరా యువ భారత్ మినిస్ట్రీ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ రెండు రోజులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హీర్య నాయక్ హాజరైనారు. ఈ క్రీడా పోటీల్లో 15 నుండి 29 సంవత్సరాలు వయస్సు గల యువత పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ షాట్ పుట్, రన్నింగ్ రేస్ నిర్వహించారు, అభ్యర్థులు జిల్లా నిర్వహించే క్రీడా పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఐజయ్య తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు అందరికీ మెమొంటోస్, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ శ్రీనివాస్, పిఆర్టీయూ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వరకాల పరమేష్, ఫిజికల్ డైరెక్టర్లు ఇస్లావత్ రాజు, పాషా, జనార్దన్, అంజనేయులు, సురేష్, ఉపాధ్యాయులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం.

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## శ్రీ సాయి చైతన్య పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు

అక్షర విజేత, పెద్దశంకరంపేట:

పెద్ద శంకరంపేట శ్రీసాయి చైతన్య పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విధ్యాధికారి, మరియు డాఎ తేజస్వినీ క్రిణిత్సవాన్ని ప్రారంభించిన తరువాత ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతు విద్యార్థులకు విద్య ఎంత అవసరమె క్రీడలు కూడ అంతే అవసరం. క్రీడల వలన మానసిన ప్రశాంతత, శారీరక, దృడత్వం, పోటీతత్వం అలవడతాయని ప్రసంగించడం జరిగింది. డాఎ తేజస్రీని మాట్లాడుతూ.విద్య క్రీడలతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని తెలియ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర్ గౌడ్ భూమేశ్వర్ గౌడ్ , అశ్రీకర్ గౌడ్ , అనిరుద్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.






## భట్టిప్రోలు లో "హిందూ సమ్మేళనం" విజయవంతం చేయాలి:-

బాపట్ల జిల్లా ఇంచార్జ్ .. 20 12 25భట్టిప్రోలు రథం సెంటర్ లో 22వ తేదీ సోమవారం సాయంత్రం మూడు గంటల నుండి హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందువులు కులభేదాలు లేకుండా ఐక్యంగా ఉండాలని ఈ ఐక్యత సాధించటం కోసం హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ హిందూ సమ్మేళనంలో తాళ్లాయిపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శ్రీ శివస్వామి వారు ముఖ్య అతిథిగా పాల్గొని అనుగ్రహ భాషణం చేస్తారని తెలియజేశారు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ వరికూటి శివగోపి, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, వేల్పూరు శ్రీనివాసరావు చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పశు వైద్యుడుని నియమించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు వినతిపత్రం



పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేకు రౌతులక్ష్మీపురం గ్రామస్తుల వినతి పత్రాన్ని సమర్పించారు. పాతపట్నం మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ సచివాలయంలో గత ఆరు నెలలుగా పశు వైద్యుడు లేనందున పశువైద్యుని (డాక్టర్) పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ శనివారం జనసేన నాయకులు బర్రి ఉమా శంకర్,మీసాల శ్రీను, గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి వినతిపత్రం సమర్పించారు. గత కొంతకాలంగా పశువైద్యుడు లేకపోవడంతో పశువులకు అనారోగ్యం చేసినప్పుడు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర సమయాల్లో పశువులను ఇతర ప్రాంతాలకు తరలించడం ఖర్చుతో కూడుకున్న పని అని, సకాలంలో వైద్యం అందక పశువులు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్న తమకు, పశువైద్య సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని వివరించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని బరోసా ఇచ్చారు. అందుకు గాను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతో విజ్ఞానం - పరిశుభ్రతతో అభివృద్ధి



డిసెంబర్ 20:-

మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాధవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన "స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థ బలోపేతం %-% భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత ప్రాధాన్యతపై నాయకులతో మరియు ఉపాధ్యాయులతో పాటు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎన్.రాజారెడ్డి, కౌతాళం మండలం అధ్యక్షులు సురేష్ నాయుడు, టీబీ ఎల్యేల్సి చైర్మన్ టిప్పు సుల్తాన్, సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, అడివప్ప గౌడ్, ఎంపీడీఓ నూర్జ హాన్, ఈఓఆర్డి రామాంజినేయులు, ఎంఈవో మొయినిద్దిన్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ. కొరకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి

**. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ. పట్టణంలో ర్యాలీ మానవహారం మొక్కలు నాటే కార్యక్రమం..**





రేపల్లె

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అరవపల్లి రోడ్డు డివైడర్ నందు మొక్కలు నాటించుట స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించుట జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు రేపల్లె తహసిల్దార్ ఎం శ్రీనివాస రావు రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జున రావు డిఈ మధుసూదన్ రావు అసిస్టెంట్ ఇంజనీర్ జాన్ శామ్యూల్.. ఇన్చార్జి పారిశుధ్య శాఖ అధికారి సురేంద్ర కుమార్..పట్టణ టిడిపి అధ్యక్షులు మేక. రామకృష్ణ బిజెపి అధ్యక్షులు ఎం రాంప్రసాద్ బిజెపి నాయకులు పినపాల సత్యసాయి బాబు ఎం సురేష్ కుమార్ బిజెపి జనసేన అధ్యక్షులు మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది నేతాజీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకు ఒక మొక్కను నాటి ఆ మొక్కను పెంచే బాధ్యత తీసుకోవాలని అలాగే కాలుష్యానికి వెనుభూతంగా మారిన ప్లాస్టిక్ నివారణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని జూట్ బాక్స్ వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన నాయకులు పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై కిషోర్ బాబు కార్యదర్శి బివి మోహన్ రావు . విద్యార్థిని విద్యార్థులు సచివాలయ మెప్మా మున్సిపల్ సిబ్బంది ఉద్యోగులు ర్యాలీ మానవహారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అడవి పాలెం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలు వినతి..

రేపల్లె

తమ గ్రామంలోని సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారులు సానుభూతితో పరిష్కరించి ప్రజల పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని రేపల్లె రూరల్ మండలం అడవి పాలెం గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులకు అధికారులకు పంపిన వినతి పత్రంలో పేర్కొన్నారు.. గ్రామంలో ఉన్న పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే సరైన రోడ్డు సౌకర్యం లేక బురద రోడ్ లోనే చాలా ఇబ్బంది పడుతున్నారని దీనివలన పాఠశాల మూతపడే పరిస్థితి కూడా ఉందని వారు పేర్కొన్నారు అంతే కాకుండా గ్రామంలో త్రాగునీరు రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నందువలన త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు.. గ్రామంలో మత్స్యకార భరోసా ఎన్టీఆర్ పెన్షన్లు సక్రమంగా అందట్లేదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పగలు రాత్రి కరెంటు సరఫరా సక్కనముగా లేకపోవడం వల్ల పాములు సంచరిస్తూ ఉండడంతో ఇటీవల పాముకాటుకు గురై కొంతమంది చనిపోవడం కూడా జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ భావన లకు సుమారు 50 సంతకాల తో కూడిన వినతి పత్రాన్ని పంపినట్లు వారి పేర్కొన్నారు



## గోవాడ లో కోటి కుంకుమార్చన :- సామూహిక లలితా సహస్రనామ పారాయణం.

బాపట్ల జిల్లా

పవిత్ర మార్గశిర మాస అమావాస్య పురస్కరించుకొని శ్రీ పార్వతీ సమేత బాలకేటేశ్వర స్వామి దేవాలయం గోవాడ లో సామూహిక లలితా సహస్రనామ పూజ, కోటి కుంకుమార్చన ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ శ్రీనివాసశర్మ, చావలి శ్రీధర్ శర్మ స్వామివారికి అభిషేకాలు పార్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజ పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్గశిర మాస అమావాస్య శుక్రవారం రావడం మనందరి అదృష్టం ఈరోజు అమ్మవారికి పూజ చేయడం వలన సకల శుభాలు కలుగుతాయి అన్నారు అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే ఆ జగన్మాత పరాశక్తి పరమేశ్వరి యొక్క నామాలను సహస్రనామాలు గా ఇంతమంది మహిళలు ఈ క్షేత్రంలో పారాయణ చేయడం మనకు శక్తి లభిస్తుందన్నారు అన్నారు లలితా సహస్రనామ పారాయణం చేయటం సకల శుభప్రదం అన్నారు మైత్రేయి ఆశ్రమ నిర్వాహకురాలు గంటా నిర్మలమ్మ భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పావులూరి రమేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి మంతెన విటల్ శ్రీనివాస్ వర్మ, పావులూరి సుబ్బారావు,పొన్నపల్లి సత్యనారాయణ జంజనం హేమ శంకరరావు. ఉప్పల పద్మజ, చింతల మురళీకృష్ణ,పడమట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## పల్స్ పోలియో పై ర్యాలీ

తుగ్గలి

తుగ్గలి:మండల కేంద్రమైన తుగ్గలి లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారము వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య అధికారి డాక్టర్ అమర్నాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిరణ్, ఎంపీహెచ్ఈఓ వెంకటరమణయ్య, పి హెచ్ ఎన్ సరస్వతి, సూపర్వైజర్ నాగమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, హెల్త్ కార్యదర్శి పద్మావతి, వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్, ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## జనవరి 10 న సావిత్రి బాయి పూలే పురస్కారాలు

**-పూలే పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ**

**-బిసిటీయు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా తన కార్యాలయంలో బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జనవరి 10 తేదీన నిర్వహించే సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రి బాయి పూలే పేరిట అవార్డు ను స్థాపించి మహిళా ఉద్యోగ ఉపాధ్యాయినులను 10 సంవత్సరాలుగా అవార్డ్ ను ఇవ్వడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ను పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశం గా చేర్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, కోశాధికారి డి రాజు, సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో బీజేపీ నేత మృతి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ కు చెందిన బిజెపి నేత గుండెపోటుతో మృతి చెందారు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. నగరానికి చెందిన బట్టికిరి ఆనంద్ (45) బిజెపి ఏడవ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో మరణించినట్లు తెలిసింది. గడిచిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆనంద్ ప్రస్తుతం అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ప్రధాన అనుచరుడీగా కొనసాగుతున్నారు. బట్టికిరి ఆనంద్ మృతి విషయం తెలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వారి ఇంటికి చేరుకొని నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆనంద్ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## కార్పొరేషన్ ఎన్నికలలో బల్దియాపై బిజెపి జెండా ఎగరవేస్తాం

**-శక్తి కేంద్ర ఇన్చార్జ్ దొంతు రవి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరేలా పోలింగ్ అధ్యక్షులు కష్టపడి పని చేయాలని 21వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జీ జిల్లా దొంతుల రవి అన్నారు. పోలింగ్ బూత్ ల, డివిజన్ కన్వీనర్ దోదోల్ల గిరిబాబు అధ్యర్యంలో నూతన పోలింగ్ బూత్ అధ్యక్షులను, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలవడానికి పోలింగ్ స్థాయి కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని అదే స్ఫూర్తితో కార్పొరేషన్ ఎన్నికలలో బల్దియాపై బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కొరకు కార్యకర్తల సమీకరణ మొదలైందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలనీ అన్నారు. బూత్ అధ్యక్షులుగా సతీష్, ప్రసాద్, బొబ్బిలి మహేష్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, అనిల్ కుమార్ అధ్యక్షులుగా జనరల్ సెక్రెటరీ సుధీర్ శ్రీధర్ సెక్రెటరీగా నియమితుల య్యారని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జమలాపురం ఆలయానికి పోటెత్తిన భక్తులు



అక్షర విజేత ఎర్రుపాలెం

ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నివేదించారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, మురళీకృష్ణ, ఆలయ సిబ్బంది,గ్రామస్తులు, భక్తులు విరివిగా పాల్గొన్నారు

# 20 26..2027 సంవత్సరానికి 35 కోట్ల నాలుగు లక్షల పదహారువేల 564 రూపాయల మున్సిపల్ బడ్జెట్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం.

రేపల్లె. బాపట్ల జిల్లా రేపల్లె పురపాలక సంఘానికి సంబంధించిన 2025.. 26 సంవత్సర సవరించిన బడ్జెట్ ముగింపు నిల్వలను 20 26.. 27 సంవత్సరపు బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు అధ్యక్షతన కౌన్సిల్ హాల్ లో కౌన్సిల్ సమావేశం బడ్జెట్.. తో పాటు ఏజెండాలోని 26 అంశాలను కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదించారు. 20 26.. 20 27 సంవత్సరానికి బడ్జెట్ మొత్తం 35 కోట్ల నాలుగు లక్షల 16 వేల 5 64 రూపాయలు..20 26... 27 సంవత్సరానికి మిగులు బడ్జెట్ ఒక కోటి 46 లక్షల ఇరవై వేల 400 రూపాయ లను.వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు... పట్నంలో పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఏజెండాలో పొందుపరిచిన 26 అంశాలను కూడా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మరొక వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్తా. కమిషనర్ కే సాంబశివరావు మేనేజర్ శివప్రసాద్ డి ఈ ఈ ఓ మధుసూదన్ రావు ఏఈ జాన్ శామ్యూల్.. ఇంచార్జ్ పారిశుధ్య శాఖ అధికారి సురేంద్ర కుమార్ మున్సిపల్ రెవిన్యూ అధికారి రత్నాంజలి కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు..



సమావేశానికి ఎక్కువ మంది కౌన్సిల్ సభ్యులు గైర్హాజరైనారు....

# 0- 5 సంవత్సరాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక..**

తెనాలి... ..డిసెంబర్ 20 : ప్రతి ఒక్కరు 0–5 పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు తప్పక వేయించాలని మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు, ఆశా వర్కర్లు తదితరులతో కలిసి జాతీయ పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు తో కలిసిజెండా ఊపి ప్రారంభించారు.పురపాలక సంఘ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్ గాంధీ చౌక్ మీదుగా శివాజీ చౌక్ వరకు సాగింది.

పోలియో చుక్కలు వేయించండి – పోలియో మహమ్మారిని తరిమివేయండి , పోలియో ఆదివారం డిసెంబర్ 21, పోలియో చుక్కలు వేయించండి – అంగవైకల్యాన్ని నిరోధించండి, రెండు చుక్కలు – నిండు జీవితానికి , అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరంలోపు చిన్నారులందరికీ – పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించండి , అనే నినాదములతో ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, అందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా చూడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జాగారపు రామఅప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 61 పల్స్ పోలియో కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఏర్పాటు చేయబడిన పోలియో కేంద్రాలకు వెళ్లి 0– 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలీసులు చుక్కలు వేయించాలని కోరారు.



మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, డిపిఎమ్ఓ జంగం శ్యామ్,పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి , ఎస్ హెచ్ఐ జి. రవికుమార్, ఇన్చార్జి హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, పల్స్ పోలియో రూట్ ఆఫీసర్స్, బూత్ కోఆర్డినేటర్స్,నగర దీపికలు శానిటరీ ఇన్స్పెక్టర్లు ,ఏఎన్ఎమ్ లు ,ఆశా కార్యకర్తలు ,మలేరియా , ఫైలేరియా యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో జరిగిన 'మెప్మా - నిపుణ' మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల స్థానిక శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో శనివారం "మెప్మా – నిపుణ మెగా జాబ్ మేళా" ను ఘనంగా నిర్వహించారు . నిపుణ మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, మెప్మా పీడీ వెంకట దాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ "ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టినప్పుడు వాటిని వదులుకోకూడదని . నిరుద్యోగ యువతకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరియు మెప్మా కలిసి ఒకే వేదికపైకి ఇన్ని బహుళజాతి కంపెనీలను తీసుకురావడం అభినందనీయని . యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలన్నారు". "కేవలం డిగ్రీ పట్టాలు ఉంటే సరిపోదని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను (స్కిల్స్) మెరుగుపరుచుకోవాలన్నార. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్నవారికే కార్పొరేట్ రంగంలో మంచి గుర్తింపు లభిస్తుందని . స్థానిక యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించడమే ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని . ఈరోజు చిన్న ఉద్యోగంలో చేరినప్పటికీ, నిరంతర కృషి, పట్టుదలతో పని చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. యువత తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మెప్మా మరియు నిపుణ సంస్థల ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించిన యువతకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల వేదికగా ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువకుడికి, యువతికి ఒక గౌరవప్రదమైన ఉద్యోగం లభించాలనేది మా ఆశయమని అందుకే విద్యార్థుల ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో మెప్మా మరియు నిపుణ సంస్థలతో కలిసి ఈ 'మెగా జాబ్ మేళా'ను ఏర్పాటు చేశామన్నారు . నంద్యాల జిల్లాలోని యువతలో అద్భుతమైన తెలివితేటలు ఉన్నాయని. సరైన వేదిక దొరికితే వారు ప్రపంచ స్థాయిలో రాణించగలరన్నారు . ఇంటర్వ్యూలలో పాల్గొనే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని . ఒక్కసారి అవకాశం రాకపోయినా నిరాశ చెందకుండా, మనలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు . రామకృష్ణ విద్యాసంస్థలు కేవలం నాణ్యమైన విద్యకే కాకుండా, విద్యార్థుల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్స్ విషయంలో కూడా ఎప్పుడూ ముందుంటాయన్నారు

మెప్మా పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రైవేట్ రంగంలో మంచి అవకాశాలు కల్పించేందుకు మెప్మా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ మేళాలో %ఎణదీ% ఫైనాన్షియల్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, రిలయన్స్ జియో, పేటీఎం, మెడ్ప్లస్, జస్ట్డయల్, అమర రాజా, %చీ××ు%, సువిధా స్టాఫింగ్ సొల్యూషన్స్ వంటి దాదాపు 15 కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో నిపుణ ప్రతినిధులు, కళాశాల అధ్యాపక బృందం , టిడిపి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.





# మదర్సాలో ఘనంగా జగనన్న పుట్టినరోజు.

కడియం జగన్ పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా గిరజాల బాబు మిత్రమండలి ఆధ్వర్యంలో ధవలేశ్వరం మదర్సాలో ముస్లిం చిన్నారుల మధ్య జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ మరియు పాస్టర్ జగనన్న మీద భగవంతుడు ఆశీస్సులు సంపూర్ణంగా ఉంటాయంటూ దువా మరియు ప్రార్థన చేశారు. అనంతరం మదర్సాలో చిన్నారులకు సుమారు 30 మంది చిన్నారులకు రగ్గులు, రెండు బస్తాల బియ్యం, నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు లను గిరజాల బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కానుబోయిన సాగర్,రాష్ట్ర మైనార్టీ మాజీ ఫైనాన్షియల్ డైరెక్టర్ నిజాం, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు హమీద్, జిల్లా మైనార్టీ సెల్ అధికారి ప్రతినిధి షట్టర్ భాష, పార్టీ మైనార్టీ నాయకులు సర్కార్ భాష, మీరావల్లి,పున్నమి రాజు వీర్రాజు, చిలుకూరి రామకృష్ణ,బిల్లకుర్తి ముత్యాలరావు, కోసూరి సూరిబాబు, మహిపాల్ వాసు,పల్లపాటి సింగ్, పవన్ తదితరులు పాల్గొన్నారు




# ట్రాన్స్ కో నిర్లక్ష్యానికి రైతన్న బలి

మదనపల్లి

మదనపల్లి:మదనపల్లె మండలానికి చెందిన ఓ రైతు ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యానికి దుర్మరణం పాలయ్యాడు.శనివారం జరిగిన ఈ విషాదకర సంఘటన పై కుటుంబీకుల కథనం.. యనమల వారిపల్లికి చెందిన దాసన్న కొడుకు రైతు వై.చంద్రశేఖర్ (56), ఊరికి సమీపంలో ఉన్న తన వ్యవసాయ బోరు వద్దకు పాడి పశువులకు గడ్డి కోసుకు రావడానికి ఉదయం వెళ్ళాడు. అక్కడ నేలపై ఉన్న విద్యుత్ వైర్లకు కరెంటు సరఫరా రావడంతో గడ్డి కోస్తూ, బీసీషాక్ గురై రైతు అక్కడి కక్కడే మృత్యువాత పడ్డాడు. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

కందుకూరు,

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు మూడో శనివారం సందర్భంగా కళాశాల విద్యాశాఖ వారి సూచనల మేరకు స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ తరాలను మెరుగైన కాలుష్య రహిత సమాజంలోకి తీసుకెళ్లడం కోసం తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. వెదురు మొక్కల పెంపకం ద్వారా వాతావరణంలో ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేయవచ్చని తద్వారా కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయవచ్చు అని తెలియజేశారు. తమ కళాశాలలో బ్యాంబూ గార్డెన్ ద్వారా ఆవిధమైన ప్రయత్నం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణం రహిత వస్తువుల్ని వాడటాన్ని తమ జీవన విధానం మార్చుకోవడానికి కృషి చేయాలని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగ ఇన్చార్జ్ డాక్టర్ ఇట్టా అనూష మాట్లాడుతూ మియావాకి విధానం ద్వారా అటవీ పెంపకం యొక్క ప్రత్యేకత వివరించారు. అటువంటి వినూత్న కార్యక్రమం ఎంతో సంతోషమని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఇందులో భాగస్వాములు కావాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కళాశాలలోని వర్మి కంపోస్ట్ యూనిట్ నందు వానపాములను విడుదల చేసి వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి, అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, డాక్టర్ కె వి పద్మావతి, సిహెచ్ అలేఖ్య, గడ్డం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్ని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం...... - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,

మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి సారించిన ప్రభుత్వ ప్రణాళిక బద్ధంగా తీసుకొని ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18 వవార్డులో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు.పచ్చ జెండా ఊపి స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించారు.పారిశుద్ధ కార్మికులు,నాయకులు,ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి ఒక్కరూమనఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన పరిసరాలను కూడాశుభ్రంగా ఉంచుకుంటే మనంఆరోగ్యంగా ఉంటామని మనతోపాటు మన రాష్ట్రంకూడా స్వర్ణాంధ్రత ఉంటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకుమొక్కలు నాటడంకూడా మనబాధ్యత అన్నారు.మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి..



కావలి,

కావలి రూరల్ మండలం ఆనేమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధమహోత్సవ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు శ్రీ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆనేమడుగు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దర్గా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతంపలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విశ్వాసానికి పాత్రులు ముస్లింలని, తన రాజకీయ జీవితానికి నాంది పలికింది ముస్లిం సోదరులేనని పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలవడంలో ముస్లింల కృషి ఎనలేనిదని తెలిపారు.గతఏడాది ఇదే దర్గాలో ఆశీర్వాదం కోరినట్లు గుర్తుచేసుకుంటూ,ముస్లిం సోదరులుతనను మీఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించిఎమ్మెల్యేగా చేశారనిఅన్నారు.తాను ఎల్లప్పుడూ మీగ్రామం, నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేస్తానని,ప్రజల సమస్యల పరిష్కారంలోముందుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఈ గంధ మహోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు..మన జీవితం నలుగురు మెచ్చే విధంగా ఉండాలని, దేవుని ఆశీస్సులు, ప్రజల ప్రేమతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు కార్యకర్తలు. భక్తులు భారీగా పాల్గొన్నారు..

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**-వలేటివారిపాలెంలో ప్రజాదర్బార్-రైతులనుంచి అర్జీలు స్వీకరించిన MLA ఇంటూరి నాగేశ్వరరావు**

**-వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ- రైతుల బాధలు అధికారులు అర్థం చేసుకోవాలి -భూ సమస్యలపై ఎక్కువ దృష్టిపెట్టాలని ఆదేశం**






వలేటివారిపాలెం

వలేటివారిపాలెం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించగా, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు ఎక్కువగా భూ సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. వివాదాస్పదం లేని, అధికారుల తప్పిదం వల్ల జరిగిన సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. రైతుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చే అర్జీలన్నీ ముఖ్యమంత్రి కార్యాలయం లాగిన్ లో నమోదు చేస్తున్నట్లు చెబుతూ... ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేవరకు పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా, ఆన్లైన్ లో తప్పులు, భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, కొన్నిచోట్ల భూములు 22ఏ లో నమోదు కావడం, మ్యుటేషన్లు లాంటి సమస్యలపైనే రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నెలల తరబడి అర్జీలు ఇవ్వటమే తప్ప పరిష్కారం కావడం లేదని అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగానే తప్పులు దొర్లాయని అన్నారు. రీసెర్వేల్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటివల్ల పంట రుణాలు ఇవ్వటానికి కూడా బ్యాంకులు అభ్యంతరం తెలుపుతున్నాయని, ఆ విషయాన్ని ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలాగా పనిచేయాలని, ఈ అర్జీల పరిష్కార బాధ్యత కూడా అధికారులదేనని నాగేశ్వరరావు అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆవేదనను విన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకరరావు ఎమ్మార్వో నజీర్ అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, మండల వెటర్నరీ అధికారి చెన్నకేశవులు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, వలేటి నరసింహం కొంకా రమేష్, మన్నం మాధవ, గుత్తా అజిత్ వలేటి వెంగళరావు కాకుమాని మాల్యాద్రి, గుత్తా తిరుపతయ్య, వీర మోస అంజయ్య తిరుపతిస్వామి, షేక్ ఖాజావలి, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను ప్రగడ మోహన్ పంది లక్ష్మీనారాయణ బక్కమంతల మాల్యాద్రి కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, పిల్లి రామచంద్ర రెడ్డి మార్తాల వెంకటేశ్వర్ రెడ్డి మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు, మామిళ్ళపల్లి మాధవ, మానికే కొండయ్య, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..



## పంచాయతీ పరిధిలోలో స్వర్ణాంధ్ర సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

**-డివిజనల్ అధికారి. డి. రాంబాబు, మండల అభివృద్ధి అధికారి. బి. సురేష్ బాబు**

ఉలవపాడు అ , డిసెంబర్ :-20 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి డి. రాంబాబు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల సాధనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇంటి స్థాయిలోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రులకు అందించాలని తెలియజేశారు. అలాగే ఉలవపాడు గ్రామపంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని డివిజనల్ పంచాయితీ అదికారి తో కలిసి పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రస్తుతం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును ఉలవపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి డి. రాంబాబు, ఉలవపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సురేష్ బాబు, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## అంగన్వాడీలకు 5జి స్మార్ట్ ఫోన్లు అందించిన -- ఎమ్మెల్యే ఉగ్ర.

వెలిగండ్ల, : ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలోని వెలిగండ్ల, హెచ్ఎంపాడు, సిఎస్పురం మండలాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం వెలిగండ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో చైల్డ్ ప్రాజెక్టు అధికారిని ఆషా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైవ్ జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి హాజరై అంగన్వాడీలకు ఫోన్లో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లంతా వారి వృత్తి పట్ల సక్రమంగా పనిచేస్తూ మంచి పేరు తీసుకురావాలని పేద గర్భిణీలకు, బాలింతలకు,చిన్న పిల్లలకు పౌష్టికార విషయంలో సమర్థవంతంగా సేవలందిస్తూ ప్రతి ఒక్కరు పోషకాహార లోపాన్ని తగ్గించడానికి కృషి చేయాలన్నారు. అలాగే వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్,మరియు కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు అందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో అంగన్వాడీలంతా ఎమ్మెల్యేలకు ఒక వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. మాకు సంక్షేమ పథకాలు అందడం లేదని, మా అంగన్వాడి పాఠశాలలో చదువుతున్న చిన్నారుల కు తల్లికి వందనం డబ్బులు పడే విధంగా చూడాలన్నారు. అలాగే పనికి తగ్గ కనీస వేతనం 26 వేలు ఇచ్చే విధంగా సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. తదుపరి సిడిపిఓ ఆషాబేగం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అంగన్వాడీ టీచర్లకు ఫైవ్.జి స్మార్ట్ ఫోన్ల వలన ఫీల్డ్ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అంగన్వాడీ టీచర్లకు ఫైవ్,జి స్మార్ట్ ఫోన్ల వలన ఫీల్డ్ స్థాయిలో నివేదికలను వేగవంతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే ట్రాకర్ డిజిటల్ సమ్మర్ యాప్ ల సహాయంతో పిల్లల ఆరోగ్య సమాచారం,పోషకాహారం స్థితిని సులభంగా నమోదు చేసి మరింత మెరుగుపడేందుకు ప్రజలకు అందించే సేవలు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి,గోన ప్రతాప్, తదితర పార్టీ నాయకులు, ఎంపీపీ రామణ మహాలక్ష్మమ్మ, జడ్పిటిసి,గుంట కతిరుపతిరెడ్డి , సూపర్వైజర్ దేవ కృపావరం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్, డీఈఓ రసూల్, ఆఫీస్ సిబ్బంది చాందిని, శాంతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు






## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఉలవపాడు, , డిసెంబర్ :-20నేడు కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 25 బూతులు, 1మొబైల్, రెండు రూట్స్ సూపర్వైజర్లు, మొత్తం 3350 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని కరేడు వైద్య అధికారి డాక్టర్ ఎ. అనిల్ కుమార్ సూచించారు. రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ లో కూడా పోలియో చుక్కలు వేస్తారని పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వివరించారు. ఎటువంటి అపోహాలకు వెళ్లకుండా ఖచ్చితంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించడం జరిగింది

## గోమాత (ఆవు)కు తృటిలో తప్పిన ప్రమాదం

కావలి ఒంగోలు బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వాహనం గోమాత( ఆవు) ను డీ గోకొట్టడం జరిగింది.వెంటనే స్థానికులు స్పందించి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఎవీచీ=మాలికి, హ్యూమన్ రైట్స్ సభ్యులు గోపి లకు తెలియపరచగా వారు వెంటనే పశు వైద్యులు ని పిలిపించి వైద్యం చేసి ఆ ఆవును కాపాడడం జరిగింది.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వి ఎం ఎన్ ఆర్ మాలి మాట్లాడుతూ గతంలో ఎంపీ రోడ్డు నందు ఆవులు రోడ్డుకి అడ్డంగా తిరుగుతూ ఉన్నాయి. ఈ ఆవులు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ పాదుచారులకు ఇబ్బందికరంగా మారడం జరిగింది మరో వ్యాపారస్తులు కూడా చాలా బాధపడడం చూస్తూ ఉన్నాం. వాటి యజమానులు సరిగా పట్టించుకోకపోవడం ఆ యజమానులు కు ఎన్నిసార్లు తెలియపరిచిన లెక్క చేయని వైనం. అదేవిధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగింది. అధికారులు బాధ్యతారాహితంగా వ్యవహరించడం ఇప్పటివరకు చూస్తూనే ఉన్నాం. వచ్చే క్రిస్టమస్ సంక్రాంతి పండుగ రోజుల్లో ప్రజలు ఎక్కువగా వస్తూ ఉంటారు వారికి ఇబ్బంది కలగకుండా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. గోమాత రక్షించిన హెల్పింగ్ హాండ్ సభ్యులకు చుట్టుపక్కల వ్యాపార సోదరులకు, మీడియాకు తెలియపరిచే వెంటనే వచ్చి అధికారులు తెలియపరిచిన అమరావతి జ్యోతి న్యూస్ నాగరాజుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.






## టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాలలో పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన

కందుకూరు, :టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణ సంరక్షణకు అవకాశాలు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణాన్ని గురించి పరిసరాలు పరిశుభ్రత గురించి భవిష్యత్తులో మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ దాసరి శిరీష అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతము చేశారు

## ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

కావలి, : ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగంనందు డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్టు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్) యం.కల్పన తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా 84 ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కేజీ నుంచి 50 కేజీల వరకు పార్సిల్‌ను డోర్ డెలివరీ చేయనున్నామన్నారు.ఆర్టీసీ నందు తక్కువధరతో అతివేగంగా,సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తామని ఆమె తెలిపారు .క్రిస్టమస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలకు గ్రీటింగ్ కార్డులు, బహుమానాలు,తినుబండారాలు పంపేవారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) బి మల్లికార్జున, సూపెర్వైసర్లు రత్నం, సిహెచ్ మాలకొండయ్య, డి రవిప్రకాష్, సత్యానందం, ఉద్యోగ సంఘనాయకులు, శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు,కేవీ రమణయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.



## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

కావలి, ;సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలోని 18వ వార్డులో ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డ్ లో నుంచివచ్చిన ప్రజలతో వినతులను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని కోరారు.అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు. స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆయన ఆదేశించారు.



# గెలిచిన బి అర్ ఎస్ సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధికి పాటుపడాలి



## - మాజీ మంత్రి హరీష్ రావు





జోగిపేట్
ఆందోల్. నియోజకవర్గపంచాయితీ బి ఆర్ఎస్ బలపరిచిన సర్పంచుల అభినందన సభలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి సర్పంచ్ ఎన్నికల్లో గట్టిగా షాక్ తగిలిందని సర్పంచ్ ఎన్నికలు ముఖ్యమంత్రి ప్రచారం చేసిన అధికారమేగానికి పాల్పడ్డారు. బతుకమ్మ చీరలు గ్రూప్ సభ్యులకు పంచి కాంగ్రెస్ వాళ్లను నమ్మలేక బి ఆర్ఎస్ సర్పంచులను గెలిపించమని కార్యకర్తలు కెసిఆర్ ప్రభుత్వం అంటే అందరికీ సంక్షేమ నిధులు అందాయని రుణమాఫీ సగం సగం బోనస్ సగం రైతుబంధు. అన్ని సగం సగం ఇచ్చారని మాజీమంత్రి హరీష్ రావు. ఇచ్చారని అన్నారు ఒకవేళ కారు గుర్తుపై సర్పంచి ఎన్నికలు జరిగి ఉంటే ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీకి వచ్చేది కాదు ఇదే ఊపుతో ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు అధిక సీట్లు సాధించాలని న్యూట్రిషన్ కిట్టు గొర్రెలు కళ్యాణ లక్ష్మి అన్ని బందు పెట్టి అంత ప్రజలను మోసం చేశాడని అన్నారు.భూమిలో నుంచి నీ గుండెల్లో నుండి 40% మంది 4 వేలసర్పంచులు గెలిచారు. ఓడిపోయిన సర్పంచులు బాధపడకండి మళ్లీ మన ప్రభుత్వం. వస్తుంది గెలిచిన సర్పంచులు నిధులు రావని కాంగ్రెస్ వాళ్లు దుష్ట ప్రచారం చేసిన నమ్మకండి అంటూ క్రాప్ హాలిడే పేరుతో సింగురు నీళ్లు తాగుతూ మూడు మండలాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వలేరు డ్యాం రిపేర్ చేస్తే. రైతులకు నష్టపరిహారం ఎకరాకు 25 వేల రూపాయలు ప్రకటించాలని ఏమి అర్థంకాక కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు నూతనంగా ఎన్నుకున్న ఆందోల్ నియోజకవర్గం సర్పంచ్లకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సర్పంచులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ పైతర సాయికుమార్ రైల్వే మెంబర్ దుద్దకొండ కాశీనాథ్ పుల్కల్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ మునిపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైతర సాయికుమార్ అల్లాదుర్గం మండల పార్టీ అధ్యక్షుడు పాలగడ్డ నరసింహులు టేక్మల్ మండల మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల వీరప్ప చౌటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ రేగోడు మండల పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య రైకోడ్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయా మండల మాజీ.జెడ్పిటిసిలు ఆయా మండల మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు ఆందోల్ జోగిపేట మాజీ కౌన్సిలర్లు నూతనంగా ఎన్నుకున్న సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారుబి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డిపేట్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పుల్కల్ (ప్రతినిధి)
సంగారెడ్డి ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తున్న పోలీస్ సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పెద్దారెడ్డిపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య స్పెషలిస్ట్ డాక్టర్ లచే ప్రజల కు అన్ని రకాల వ్యాధుల కు ఉచితంగా వైద్యం అందించారు. డాక్టర్ హిమ బిందు జనరల్ విజిషియన్. డాక్టర్ సూచరిత గైనాకిలిస్ట్, డాక్టర్ మహేందర్ కంటి చికిత్స,డాక్టర్ శంకర్ చౌహన్ చర్మ వ్యాధులు. డాక్టర్ పరుశురాం ఆనంద్ జనరల్ ఫిజిషియన్ లచే రోగులకు వైద్యం అందించారు. పోలీస్ సతీష్ మాట్లాడుతూ పెద్దారెడ్డిపేట్ గ్రామ జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఏలాంటి అసౌకర్యం కలగకుండా క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంకు సింగూరు. రైపాడ్, మంతుర్. పెద్దారెడ్డిపేట్ గ్రామ ప్రజలు హాజరైన వారికి బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి ఇంజక్షన్లు మరియు టాబ్లెట్స్ సిరప్ లో కూడా ఇచ్చామన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో రక్తదానం కూడా నిర్వహించామని అన్నారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి అనుసుజ - లింగయ్య మాట్లాడుతూ పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం కు వివిధ గ్రామ ప్రజలు వచ్చి





చూపించుకునందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.రాజకీయాలకతీతంగా ప్రజాసేవ లక్షంగా ప్రతి నెల నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. అనునిత్యం ప్రజల క్షేమం కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తున్న కుమ్మరి లింగయ్య ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.ఉచిత కంటి చికిత్స చేయించుకున్న వారు కంటి అద్దాలు ఉచితంగా అందిస్తామన్నారు. కంటి అద్దాలు ఇచ్చే రోజుల మా గ్రామంలో మినరల్ వాటర్ ఫ్లాన్ట్ ను ప్రారంభించలని చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య బసవంతరావు పాటిల్ ఎర్ర మల్లేశం మహేష్ బాబు సందీప్ కుమార్ గ్రామ ప్రజలు తదితరలు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్ కి ఎంపికైన తాటికాయల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 20
హనుమకొండ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తాటికాయల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆమంచ గీతిక శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. గ్రామానికి చెందిన ఆమంచ రమేష్ కుమార్తె అయిన గీతిక శ్రీ "మున్సిపల్ నీటి లీకేజీని స్వయంచాలకంగా గుర్తించే విధానం" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది. హనుమకొండలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో డిసెంబర్ 18 నుండి 20 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించగా, వినూత్న ఆలోచన, సామాజిక ప్రయోజనం, సాంకేతిక స్పష్టత అంశాల్లో అత్యుత్తమంగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌కు పి. దీప్తి (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని), జి. ఉషారాణి (జీవ శాస్త్ర ఉపాధ్యాయిని) మార్గదర్శకులుగా వ్యవహరించారు. విద్యార్థిని ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు డి. నవీన్ కుమార్, టి. వసుందర, పి. శ్రీనివాస్, బి. రాజు, ఎస్. ఇందిరాణి, ఎన్. కల్యాణ్, పిఎస్ హెచ్ఎం బి. వెంకటేశ్వరరెడ్డి, రాజు, హేమలత అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ గీతిక శ్రీ మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రతిష్ఠలు నిలబెట్టాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి హరీష్ రావ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక



రాయికోడ్ 20డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వార్ గ్రామానికి చెందిన 4వ వర్డ్ మెంబెర్ వడ్ల పాండు కాంగ్రెస్ పార్టీని వీడి, మాజీమంత్రి హరీష్ రావు,మాజీ ఎంఎల్ఏ చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారిని మాజీ మంత్రి శాలువాతో సన్మానించి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఆబేద్ ఆలీ, నాయకులు అనిల్,గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

పుల్కల్ (ప్రతినిధి)
పుల్కల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులుగా బి అశోక్ ప్రధాన కార్యదర్శిగా టి నరసింహ ఉపాధ్యక్షులుగా ఎన్ దేవేందర్ ,విజయలక్ష్మి కోశాధికారిగా సంతోష్ కార్యదర్శులు అరవింద్ కుమార్, శ్రీనివాస్ సత్యనారాయణ ,నరసింహులు ఇన్చార్జిగా చంద్రయ్య గార్లను ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సాయిలు గారు పరిశీలకులుగా మరియు జిల్లా కార్యదర్శి సుదర్శన్ గారు ఎన్నిక నిర్వాహకులుగా హాజరు కావడం జరిగింది నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నికల నిర్వహణ అధికారి అభినందించారు







## వాడబలిజ సేవా సంఘం సర్పంచ్ ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమం



వాజేడు)
లవాజేడు మండల పరిధిలోని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ధర్మవరం మరియు పెద గొల్లగూడెం గ్రామాల్లో సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించడం జరిగింది.ధర్మవరం సర్పంచ్ కాక సుమతి ఉప సర్పంచ్ బొల్లె సూర్యం పెద గొల్లగూడెం ఉపసర్పంచ్ గగ్గూరి వెంకట లక్ష్మణ్ రావు. వాడబలిజ సేవా సంఘం సీనియర్ నాయకులు అల్లి నాగేశ్వరరావు మరియు ధర్మవరం వార్డ్ నెంబర్స్ గార సత్యనారాయణ గార అనసూర్య సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణయ్య రాష్ట్ర నాయకులు అల్లిసూరిబాబు జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి మండల అధ్యక్షులు గార నాగార్జున వాజేడు మండల కోశాధికారి పానెం సురేష్ అల్లి నరేష్ తోనూరి రఘుబాబు గ్రామ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు బొల్లె విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

### -ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి

### -ఉపాధి హామీ చట్ట సవరణ ప్రతులు దగ్ధం

### -సిపిఎం సిద్ధిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో



చేర్యాల,డిసెంబర్21(
సిద్దిపేట జిల్లా చేర్యాలలోని పాత బస్టాండ్ కూడలిలో సిపిఎం నాయకులు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన విబి జి రాంజీ పేరుతో ఉపాధి హామీ పథకం పత్రాలను శనివారం దహనం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గారు అండ్ అజివిక మిషన్ ( విబి- జి రాం జీ) అనే పేరుతో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు.ఎం జి ఎస్ ఆర్ ఈజీఎస్ లో ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానపర్చడమేనని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని,లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,ఆముదాల నర్సిరెడ్డి,పోలోజు శ్రీహరి,ఇప్పకాయల శోభ,తుప్పతి రాజు,నంగి మైస్సయ్య,గుండ్ర రవీందర్,యాడారం బ్రహ్మయ్య,కత్తుల నర్సింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానం చేసిన ఎమ్మెల్యే

### దామర్ గిద్ధ ను కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మార్చిన పండరి నాథ్ సైన్యం

### శేరికర్ పండరి నాథ్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి





నాగల్ గిద్ద)
నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచి శేరి దామర్ గిద్ధ గ్రామ చరిత్రలోనే అత్యంత బారి మెజారిటీతో గెలిపించిన నూతన సర్పంచ్ కు మల్గే రాజు,ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్, వర్డ్ మెంబర్లకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానం చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవ రెడ్డి శేరికర్ పండరి నాథ్ బలగాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవ రెడ్డి చోటికి డప్పు చప్పుళ మధ్యలో టపాసులు పేల్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవ రెడ్డి క్యాంప్ ఆపీస్ కు వెళ్ళినారు.శేరి దామర్ గిద్ధ గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మలచిన సర్పంచ్ రాజు కు, ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ కాంగ్రెస్ పార్టీ బలగానికి సైన్యానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవ రెడ్డి గారు హృదయ పూర్వక కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామర్ గిద్ధ గ్రామ మాజీ ఎంపీటీసీ, నూతన ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ సైన్యంతో మాట్లాడుతూ నిర్ణయం తీసుకున్నాక దారి ఎలా ఉన్న గమ్యం చేరాల్సిందే శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది అంటూ దామర్ గిద్ధ ను కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మార్చడానికి ఎన్నో త్యాగాలు చేసిన కాబట్టి నేడు అందరూ కలిసి కట్టుగా గ్రామాన్ని అబివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం అన్నారు.

# రైతులకు నష్టం చేసే విద్యుత్ చట్ట సవరణను విరమించు కోవాలి

### -డిసెంబర్ 23న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు -రైతు సంగం నాయకులు గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి)
రైతులకు నష్టం చేసే విద్యుత్ చట్ట సవరణ బిల్లును విరమించు కోవాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కొత్త విద్యుత్ చట్టం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చేదిగా ఉన్నదని అన్నారు.

దీనికి వ్యతిరేకంగా డిసెంబర్ 23న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని అన్నారు.తరతరాలుగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకురావటం ద్వారా కేంద్రం బడా కార్పొరేట్లకు మేలు చేకూర్చుతున్నదని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతాంగానికి, నిరుపేదలకు ఇస్తున్న క్రాస్ సబ్సిడీని ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతున్నదని తెలిపారు. రైతాంగ పోరాట ఫలితంగా రద్దు చేసిన మూడు వ్యవసాయ చట్టాల అమలులో భాగంగానే నూతన విత్తన బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందనీ, విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ దుష్ట చర్యకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మహిళలు , యువజన సంఘాలు కలిసిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి యాదవ రెడ్డి,



నాయకులు నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, మాణిక్ రెడ్డి,మల్లారెడ్డి, విట్టల్, అశోక్, అంజయ్య లక్ష్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## వల్లూరు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్‌కు సన్మానం



జహీరాబాద్
నారాయణ ఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం వల్లూరు గ్రామ ఉప సర్పంచ్ గా మీదొడ్డి ప్రవీణ్ కుమార్ ఎన్నిక అయిన సందర్భంగా జహీరాబాద్ పట్టణం లో పెన్ గన్ ఎడిటర్ రాయి కోటి నర్సిములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఉప సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషం అన్నారు. ఎందుకంటే చదువుకున్న విద్యావంతులు గ్రామ పాలన పై అవగాహనా కలిగిన నాయకులు ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రవీణ్ ఇంకా ఉన్నతమైనా పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఉలవపాడు, ద, డిసెంబర్ :-20నేడు కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 25 బూతులు, 1మొబైల్, రెండు రూట్స్ సూపర్వైజర్లు, మొత్తం 3350 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని కరేడు వైద్య అధికారి డాక్టర్ ఎ. అనిల్ కుమార్ సూచించారు. రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ లో కూడా పోలియో చుక్కలు వేస్తారని పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వివరించారు. ఎటువంటి అపోహాలకు వెళ్లకుండా ఖచ్చితంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించడం జరిగింది



# అందరికి రుణపడి ఉంటాను

### -న్యాల్కల్ సర్పంచ్ జ్యోతి ప్రవీణ్

.



న్యాల్కల్)
న్యాల్కల్ గ్రామప్రజలందరికి రుణపడి ఉంటాను.. అందరి సహకారంతో న్యాల్కల్ ను అభివృద్ధి లో ముందు ఉంచుతాను అని నూతన సర్పంచ్ జ్యోతి ప్రవీణ్ అన్నారు. నా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానానీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి న్యాల్కల్ సర్పంచ్ బేగరి జ్యోతి ప్రవీణ్ కుమార్ తెలిపారు.నాకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాత్రింబగలు కష్టపడి నన్ను వెన్నంటుంఢీ అహర్నిశలు పనిచేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి వుంటానని తెలిపారు.నా కోసం ప్రతిక్షణం ఆలోచన చేసి నా గెలుపుకు విశేషంగా కృషి చేసిన ముఖ్యులు నాల్కల్ మండల్ మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్ కి మరియు మాజీ సర్పంచ్ లకు, మాజీ ఎంపీటీసీ కి మరియు గ్రామ పెద్దలకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అంతేకాక వారందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తానని తెలిపారు.న్యాల్కల్ గ్రామాన్ని మండలంలో అన్నిటిలో అభివృద్ధి చేసి ముందు ఉంచుతానాన్ని తెలిపారు. ప్రజలకు ముఖ్యమైన మంచినీళ్ళ సమస్య, వీలైట్లు, మురుగు కాలువలు మొదలగునవి ఎప్పటికప్పుడు ఆర్యవేక్షణ చేసి పరిస్కారం చేస్తానని తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



జహీరాబాద్
జహీరాబాద్ టౌన్ పోలీస్ వారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని మరియు నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు అందులో ముఖ్యంగా “డిజిటల్ అరెస్ట్” పోలీసులు, సిబిఐ (సి బి ఏ లేదా కస్టమ్స్ అధికారులమని చెప్పి వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తారు. మీ పేరు మీద అక్రమ పార్శిల్స్ వచ్చాయని భయపెట్టి మిమ్మల్ని కెమెరా ముందు ఉండమని (“డిజిటల్ అరెస్ట్”) కోరుతారు.వాస్తవంగా చట్టపరంగా “డిజిటల్ అరెస్ట్” అనే పద్ధతి లేదు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా విచారణ చేయరు లేదా డబ్బులు అడగరు మరియు “పెట్టుబడి మోసాల” వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపుల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మబలికే లింక్‌లను నమ్మకండి. కేవలం సెబీ గుర్తింపు పొందిన యాప్‌ల ద్వారానే పెట్టుబడులు పెట్టండి. లింక్స్‌పై క్లిక్ చేయవద్ద కరెంట్ బిల్లు చెల్లించలేదని, బ్యాంక్ కేవైసీ అప్‌డేట్ చేయాలని వచ్చే మెసేజ్‌లలోని లింక్‌లను క్లిక్ చేయవద్దు. అవి మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉంటుంది, దీపిక నీమీకు తెలిసిన వారి గొంతుతో లేదా ముఖంతో వీడియో కాల్స్ చేసి అత్యవసరంగా డబ్బు అడిగితే, వెంటనే పంపకండి. ముందుగా వారికి సాధారణ కాల్ చేసి నిర్ధారించుకోండి.ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, మొదటి 1-2 గంటలు చాలా కీలకం అని వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి మరియు వెంటనే మీ బ్యాంక్ అధికారులకు సమాచారం అందించి ఖాతాను నిలిపివేయండి. ఈ నేపథ్యంలో ప్రజలు పై అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాహీరాబాద్ టౌన్ యస్ ఐ కే. వినయ్ కుమార్ వారి సిబ్బంది తో కలిసి కొన్ని సైబర్ నేరాల కు సంబంధించిన పోస్టర్ లను రిలీజ్ చేసినారు మరి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని విజ్ఞప్తి చేస్తున్నారు

## జాడిమల్కాపూర్ సర్పంచ్ ను సన్మానించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



జహీరాబాద్
మొగుడంపల్లి మండలం జాడిమల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బి. రాజు ఉప సర్పంచ్ ఎజాజ్ పటేల్ శనివారం ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం ని మర్యాద పూర్వకంగా కలవగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు భరత్ రెడ్డి,వెంకట్ రాం రెడ్డి,తిరుమలేష్,యస్.గోపాల్,తదితరులు ఉన్నారు.



## ముప్పారం గ్రామపంచాయతీ ఎన్నికల విజయం -కడియం శ్రీహరి అభినందనలు

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 20
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే ను ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరుతూ ఎమ్మెల్యే, ఎంపీ నీ కూడా ఆహ్వానించాలని గ్రామ పెద్దల సమక్షంలో విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

## శ్రీ సాయి చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభం




మెదక్ జిల్లా ,డిసెంబర్ 20,
శ్రీ సాయి చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటేశం, డాక్టర్ తేజస్విని హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ క్రీడోత్సవాల్లో విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు.ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ పిల్లలు చదువుల పట్ల ఆసక్తిగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి కనబరిచారని సూచించారు, డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ,విద్యతో పాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మెలు చేస్తాయని అన్నారు ముఖ్య అతిథులు విద్యార్థుల , క్రీడల పట్ల ఉత్సాహాన్ని ప్రశంసించారు.పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, “క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్,భువనేశ్వర్ గౌడ్,శ్రీకర్ గౌడ్,అనిరుద్గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## గూడూరు సర్పంచ్ జగనథ్ కు అభినందనలు తెలిపిన బాపు మల్ శెట్టి



నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గం-
నాగల్ గిద్ద మండలం గూడూర్ గ్రామపంచాయతీ ఇటీవల విజయం సాధించిన సర్పంచ్ జగనాథ్ ఉప సర్పంచ్ నీలమ్మ. వార్డు సభ్యులు అనిల్ హనుమంత్ దిలీప్ రుక్మిణి ముత్తమ్మ విట్టల్ రవి సాగర్ లకు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో నిబద్ధత తో పనిచేయలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎప్ మండల సభలో నూతన కమిటీ ఎన్నిక

మనూర్
మనూర్ మండల వేదికగా టిఎస్ యుటిఎప్ మండల మహా సభ సమావేశం జరిగింది ఈ సమావేశంలో టిఎస్ యుటిఎప్ మనూర్ మండల కమిటీ ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
టిఎస్ యుటిఎప్ మనూర్ మండల మహాసభను మండల అధ్యక్షులు జి. జ్యోతిలింగం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ముందుగా అధ్యక్షుల తొలిపలుకు ప్రధానకార్యదర్శి నివేదిక సమర్పించడం జరిగింది. ఎన్నికల అధికారి గా జిల్లా కార్యదర్శి కేలూత్ హరిసింగ్ గారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గా జి. జ్యోతిలింగం, ప్రధానకార్యదర్శిగా సరికూరు రాములు ,సహా అధ్యక్షులు గా సర్దార్ రాథోడ్ ను, మహిళా సహా అధ్యక్షులు గా ఎం.సుజాత కోశాధికారి గా ఎం. వీరయ్య ను, కార్యవర్గ సభ్యులుగా బాబార్, సునీల్ కుమార్, వసంత్, రాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేంలో జిల్లా కార్యదర్శి . యేషప్ప మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాలకు రావాల్సిన 5 పెండింగ్ డిఎ లు వెంటనే విడుదల చెయాలనీ, పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే పి.ఆర్.సి ని అమలు చేయాలనీ, పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలనీ, కులగనణ చేసిన సూపెర్వైసర్లకి, ఏనుమారిటర్లకి డబ్బులు 12000,10000 రూపాయలు ఇవ్వాలని, మోడల్ స్కూల్ టీచర్లకు 010 హెడ్క్కింద జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21 నాడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి అందరూ తప్పకుండ హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.





# సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్

జహీరాబాద్
జహీరాబాద్ మండలం హుగ్గెల్లి తండా,ఝరసంఘం మండలం తుమ్మన్పల్లి,న్యాల్కల్ మండలం ఇబ్రహీంపూర్ గ్రామాలక చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు నూతనంగా గెలుపొందిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది....వారికి ఎమ్మెల్యే మాణిక్ రావు ,చైర్మన్ ,మాజి ఆత్మ చైర్మన్



విజయ్ కుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం



తదితర ముఖ్య నాయకులు పూల మాల వేసి సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు.



# ఆరేపల్లి జెడ్ పీ హెచ్ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

### భాగంగా బాల వివాహ ముక్తి భారత్ పైన అవగాహన

కరీంనగర్, డిసెంబర్ 20( – ఆరేపల్లి జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ మెంబర్ నాయిని స్వప్న చైల్డ్ మ్యారేజ్ పైన అవగాహన కల్పించడం జరిగింది.

ఇందులో భాగంగా పాఠశాల హెడ్ మాస్టర్, పాఠశాల టీచర్లు,అంగన్వాడీ టీచర్లు, పాఠశాల పిల్లలు, పిల్లల తల్లి తండ్రుల పాల్గొన్నారు.చట్టబద్ధంగా అమ్మాయి వివాహ వయస్సు 18, అబ్బాయి వివాహ వయస్సు 21 ఏళ్ల తర్వాత మాత్రమే పెళ్లి చేసుకోవాలని అని లేదంటే చట్టపరంగా ఎదురయ్యే సమస్యలు, ఆరోగ్య పరంగా ఎదురయ్యే సమస్యలు గురించి వివరించి, ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కి సమాచారం అందించడం అందరి బాధ్యత అని, చైల్డ్ మ్యారేజ్ చట్ట ప్రకారం నేరం అని తెలియజేశారు

పిల్లలు ఫోన్ కి బానిసలు కాకుండా పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా ఉండి పక్క దారి పట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు.

# ఎన్నికల విధులకు గైర్హాజరైన 713 మందికి షోకాజ్ నోటీసులు

కరీంనగర్, డిసెంబర్ 20(

మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలకు విధులు కేటాయించినప్పటికీ ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన 713 మంది ఉద్యోగులకు జిల్లా విద్యాధికారి, గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారి అశ్విని తానాజీ వాకడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జరిగిన ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ ఆఫీసర్ గా విధులు కేటాయించినప్పటికీ సంబంధిత ఉద్యోగులు విధులకు హాజరు కాలేదని, తద్వారా ఎన్నికల నిర్వహణకు అసౌకర్యం ఏర్పడిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సిసిఏ నియమాల ప్రకారం సదరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు.

# జీపీ ఎన్నికల విజయవంతంపై ఇంచార్జి కలెక్టర్‌కు శుభాకాంక్షలు

### మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ – 20( –

గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు



తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరీంనగర్ టౌన్ పోలీసులు 60 మొబైల్ ఫోన్ల రికవరీ

### -రికవరీ చేసిన ఫోన్ల విలువ సుమారు రూ. 10 లక్షలు

### -బాధితులకు ఫోన్లను అందజేసిన కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి

కరీంనగర్, డిసెంబర్ 20(



సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, గల్లంతైన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో కరీంనగర్ టౌన్ డివిజన్ పోలీసులు విశేష విజయాన్ని సాధించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, టౌన్ ఏసీపీ వెంకటస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తున్న ప్రత్యేక బృందాలు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తాజాగా 60 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి అంచనా విలువ సుమారు రూ. 10 లక్షలు.కరీంనగర్-I, II, III టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు నిరంతరం నిఘా ఉంచి, టెక్నికల్ అనాలిసిస్ ద్వారా ఈ ఫోన్లను గుర్తించాయి.

రికవరీ చేసిన ఫోన్ల యజమానులను పిలిపించి, తగిన ఆధారాలను పరిశీలించిన అనంతరం వారికి మొబైల్ ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ టౌన్ ఏసీపీ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.ఫిర్యాదుతో పాటు స్వయంగా లేదా పోలీసుల సాయంతో www.ceir.gov.in పోర్టల్‌లో మొబైల్ వివరాలను నమోదు చేయాలి. దీనివల్ల ఫోన్ దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయడంతో పాటు, తిరిగి రికవరీ చేసే అవకాశం పెరుగుతుందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఆస్తులను కాపాడటంలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు

# కాంగ్రెస్ లో కొనసాగుతున్న చేరికల వెల్లువ

మానకొండూర్, డిసెంబర్ 20(



మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సర్పంచుల్లో చాలా మంది కాంగ్రెస్ పార్టీ చేరేందుకు క్యూ కడుతున్నారు. రోజురోజూ చేరికల వెల్లువ కొనసాగుతున్నది. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు కొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే శనివారం బెజ్జంకి మండలం బేగంపేట గ్రామ సర్పంచు ఏల విజయ-శ్రీనివాస్,ఉప సర్పంచ్ మధు, శంకరపట్నం మండలం ముత్తారం సర్పంచు మారవేణి రాజయ్య, తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్, మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డితోపాటు అనేక గ్రామాల వార్డు సభ్యులు గుంటుక అంజలి, మంద వికాస్, కొలిపాక రజిత, మంద కుమార్ తదితరులకు ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

అలాగే ఇల్లంతకుంట మండలం అనంతారం, ఒబులాపురం, బెజ్జంకి మండలం తోటపల్లి, మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపలకల గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, శ్రీగిర రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, వినోద్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్, శీలం నర్సయ్య, బుర్ర తిరుపతి, జనగం శంకర్, పిట్టల అంజయ్య, వరుణ్, రాజమహేందర్, అజయ్,లక్ష్మణ్,కొరిమి మల్లయ్య, కనకయ్య, బుర్ర అంజయ్య, నూనె రాజేందర్,ఇజిగిరి రాజమౌళి, కె.రామచంద్రయ్య, పంజాల రాజవీరు, కనకం రవీందర్, సుద్దాల రాజేందర్, పల్లె మహేష్, ఇజిగిరి శ్రీనివాస్, ఎం.సంతు, గాలి మల్లయ్య, మారవేణి కృష్ణ, మంద రామయ్య, మారవేణి శ్రీకాంత్, కనకం కుమార్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల

### -గేట్లు ఎత్తిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, డిసెంబర్ 20( –

బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల్లో సాగులో ఉన్న పంట భూములు దెబ్బతినకుండా సకాలంలో కాలువల ద్వారా నీరందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండలం అంతగిరి వద్ద అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు ఆయన ఎస్సారెస్పీ అధికారులతో కలిసి గేట్లను ఎత్తివేశారు. అలాగే కందికట్కూర్ %-% వల్లంపట్ల గ్రామాల మధ్యగల మిడ్ మానేరు జలాశయం గేట్లను ఎత్తేసి నీటిని కాలువలకు విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల సాగులో ఉన్న 15వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు.అలాగే మిడ్ మానేరు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల ఆ మండలాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముందుగానే నీరు విడుదల చేయడం వల్ల రైతులు వరినాట్లు వేసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మిడ్ మానేరు నుంచి విడుదలైన నీరు గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల మీదుగా గౌరవెల్లి వరకు వెళుతుందని ఆయన చెప్పారు.ఇప్పుడున్న ఆయకట్టు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు.

పర్యాటక కేంద్రంగా అంతగిరి అభివృద్ధి

రాబోయే రోజుల్లో అంతగిరి(అన్నపూర్ణ ప్రాజెక్ట్ )ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అంతగిరిని అభివృద్ధిపర్చాలనే ఈ ప్రాంత వాసుల కోరికను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం



దృష్టికి, ముఖ్యంగా పర్యాటకశాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళతానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్సీ, ఈఈ, డీఈలతోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, నవీన్, గూడ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, డిసెంబర్ 20

జనవరి మాసంలో నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, పోలీస్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా ఉంటూ మాస ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు సమన్వయంతో నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. గత ఏడాది గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకున్న చర్యలు వివరించాలని తెలిపారు.

పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం గత ఏడాది 2800 మంది విద్యార్థులు ట్రాఫిక్ పార్కును సందర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేయండి

### పంచాయతీ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడం అభినందనీయం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే -అదనపు కలెక్టర్ ను అభినందించిన ఎంపీడీవోలు

కరీంనగర్, డిసెంబర్ 20(

ఎంపీడీవోలు పంచాయతీ ఎన్నికలు అందరూ కలిసి సమిష్టిగా బాధ్యత విధంగా పనిచేసే పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఎంపీడీవోలను పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా సమర్థవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు అదనపు కలెక్టర్ ను జెడ్పి సీఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు పూల బొకే అందించి అభినందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఇక్కడ ఎలాంటి ఉద్రిక్త పరిస్థితి తలెత్తకుండా నిర్వహించడంలో ఆయా మండలాల ఎంపీడీవోలు కీలకంగా పని చేశారని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదల నుంచి కౌంటింగ్ పూర్తి వరకు చక్కగా పనిచేశారని అభినందించారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే విధంగా ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు ప్రత్యేకంగా కృషి చేయాలని సమస్యల పరిష్కారం లోను ముందుండాలని పేర్కొన్నారు. గ్రామాల్లో కొత్త సర్పంచ్లు ఎన్నికైన నేపథ్యంలో వారు తమరి దృష్టికి తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తరచు గ్రామాలను సందర్శిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అండగా నిలవాలని పేర్కొన్నారు.

